(వాం కః

# స్వార్థ ప్రయోజనాలు

శ్రీ రావి కొండలరావు

శాంత ఆరాత్రి చాలా ఆలోచించింది తన అక్కా బావా ఎంతో హాయిగా మాట్లాడుకుంటారు - కబుర్లు చెప్పుకుంటారు - ఇంకా ఏవేవో మెల్లిగా, రహస్యంగా కూడా మాట్లాడుకుంటారు! ఎంత రాత్రయినా ఇద్దరూ వొక్క గదిలోనే పడుకుని ఏమిటో వూరికే మాట్లాడుకుంటారు! వుండి వుండి నవ్వులుకూడా! వాళ్ళిద్దర్నీ చూస్తూ వుంటే శాంతకి ఏం తోచదు. ప్రపంచంలో 'సౌఖ్యం' అనే వస్తువుని పూర్తిగా వీళ్ళిద్దరే అనుభవిస్తున్నారు అనికూడా ఆ అమ్మాయి అనుకుంది తనతో మాట్లాడే వాళ్లూ, పలకరించేవాళ్లూ తన ఈడు అమ్మాయిలేకాని - ఇంకెవరూ మాటాడనే మాటాడరు! ఎప్పుడన్నా వేళాకోళానికి బావ మాత్రం పలకరిస్తాడు మరి తనకీ ఈ సౌఖ్యం వుంటుందా? ఇంకా ఏవో ఆలోచనల్ని మనస్సులో రేపుకుని, కాస్సేపటికి శాంత నిద్రపోయింది!

నిజానికి శాంతకి తన అక్కనీ, బావనీ చూస్తే చాలా సరదా! వాళ్లిద్దర్నీ చూస్తూ అలాగే వుండిపోతుంది వాళ్ళిద్దరి ఆప్యాయతనీ, స్నేహాన్నీ, మాటల్నీ మాత్రమే శాంత చూసింది అవే ఆ అమ్మాయికి ఎంతోనచ్చినై! అక్కా, బావా, రాత్రులు కూడా 'సరదాగా' వుంటారనిమాత్రమే తెలుసు! ఆట్టే తెలుసుకుందుకు ఆ అమ్మాయికి ఈడేదీ? ఇంకా ఎనిమిదేళ్లే!

శాంతకీ వొక్కటే కోరిక బావలాంటి మగాయన తనతో ఎప్పుడూ వుండిపోవాలి- బావలాగా సరదాగా, ఇంకా సరదాగా వుండేమనిషయితే తనకి మరీఇష్టం! తనొకమాటు క్లాసులో వొక అబ్బాయిని పెన్సిలు కోసం అని మాటాడితే మేష్టారు పిలిచి 'తప్పమ్మ—మగాళ్లతో మాటాడకూడదు' అని కోప్పడ్డారు 'అబ్బే - మేష్టారి కేం తెలీదు మేష్టారు బావలాంటి మనిషే కాదు!' అనుకుంది

శాంతకి పద్దెనిమిదేళ్లొచ్చేసరికి పాపారావు కిచ్చి పెళ్లిచేసేరు అంతవరకూ శాంత పాతజ్ఞాపకాల్ని బొత్తిగా వొదల్లేదు 'పెళ్లి' అని తెలిసిందగ్గిర్నించీ ఆవిడలో ఆనందం మరింత ఎక్కువయింది ఐదారు సంవత్సరాల కిందట ఇరుగు స్నేహితురాళ్ల వల్ల 'పెళ్లి' అంటే ఏమిటో తెలుసుకుంది అది ఎందుకో, మొదలయిన విషయాలు కూడా తెలిశాయి అవి తెలుసుకున్న తర్వాత మొదట్లో కొద్దిగా భయపడ్డది కాని తర్వాత ఆనందంఅంతా అందులోనే వుందనికూడా తెలుసుకున్నది

పెళ్ళయిన తర్వాత పాపారావు శాంతని తీసుకొని పట్నం కాపురానికి వెళ్లిపోయినాడు అంతకుపూర్వం శాంత 'పట్నం' గురించి విన్నది కాని చూడ్డం అదే మొదటిసారి! తనవూరు పల్లెటూరు కాకపోయినా పట్నంమాత్రం కాదు మద్రాసు చూసిన తర్వాత శాంతకి సంతోషం మరీ ఎక్కువయింది బావకంటె పాపారావు ఎన్నిరెట్లో మంచివాడే ననుకుంది

భార్య కాపరానికొచ్చిన మొదటి రోజుల్లో పాపారావు సంతోషంగా అన్నీ తిప్పేడు. పార్కులూ, బీచీ, మ్యూజియమ్మూ, పెద్దపెద్ద రోడ్లూ, దీపాల వెల్తుర్లో మనుషులూ, మంచిమంచి ఇంగ్లీషు సినిమాలూ, ఇవన్నీ చూసినతర్వాత శాంత బ్రహ్మానంద పడ్డది సంవత్సరంవరకూ పాపారావు శాంతని చాలా చక్కగా చూశాడు వొచ్చిన డబ్బంతా ఆవిడ చీరలకీ, జాకెట్లకీ షోకులకే అయ్యేది ఆ సంవత్సరం అంతా శాంత చాలా వుల్లాసంగానే గడిపింది!

మరో రెండు సంవత్సరాలకి శాంత కూతుర్ని ఎత్తుకుంది కూతురు పుట్టిన తర్వాత పాపారావుకి డబ్బుకి చాలా కష్టంగా ఉండేది పాలూ, హార్లిక్సులూ, గ్లూకోజులూ—డబ్బంతా వీటికింద పోయేది "పోనీండి - నాకింక చీరెలు కొనటం మానెయ్యండి - డబ్బు చాలకపోతే ఏం చేస్తాం మరీ -" అంది వొకనాడు శాంత పాపారావుతో పాపారావు వొప్పుకున్నాడు తనుకూడా ఖర్చు తగ్గించుకున్నాడు 'ఇదివర కిచ్చిన జీతమే ఇప్పుడూ ఇస్తున్నారు అప్పుడిద్దరే కాబట్టి హాయిగా అనుభవించేవాళ్లు-ఇప్పుడు ముగ్గురయ్యారు

ఐదారేళ్ల వరకూ శాంత మళ్ళీ కొత్త చీర కట్టనేలేదు దానికితోడు కరువొకటి బ్రహ్మాండంగా ప్రబలిపోయింది కూతురు పుట్టిన తర్వాత శాంత ఎంతసేపూ ఆ అమ్మాయిని ఎత్తుకోవటం, తల దువ్వటం, గౌన్లు తొడగటం మొదలయిన పనుల్లోనే వుండేది పాపారావుతో పూర్వపుమాదిరి కులాసాగా వుండటంలేదు పాపారావు ఎంతసేపూ ఆఫీసుపన్లూ అవీ చూసుకునేసరికే పొద్దుపోయేది!

తర్వాతర్వాత శాంత బీచిషికార్లూ, సినిమాలూ మరిచేపోయింది పాపారావు

కూడా బొత్తిగా సినిమాలు చూట్టం మానెయ్యలేదు కాని అప్పుడప్పుడు చూసేవాడు అదన్నా స్నేహితుల ప్రోద్బలంవల్ల!

చిన్నప్పుడు శాంత "పెళ్లయ్యాక జీవితం సుఖవంతం అవుతుంది" అనే మాట విన్నది ఐతే ఆమాట అబద్ధం కాదు కాని పూర్తిగా నిజంమాత్రం కాదని పెళ్లయిన ఆరేళ్ళ నాటికి శాంత తెలుసుకుంది జీవితంలో సౌఖ్యం అనుభవించాలంటే పెళ్లయిన తర్వాతే — ఈలోపుగావున్న 'సౌఖ్యం' ఏమంత చెప్పుకోదగ్గది కాదు ఈ సౌఖ్యం ఎంతసేపూ ఆటలూ పాటలూ, బొమ్మల కొలువులూ తప్పితే స్కూలూ పెళ్లయినాక యివన్నీ కట్టుబడతయ్ వొక భర్త అనే ఆయన ప్రవేశిస్తాడు అప్పట్నుంచీ ఇక చింతే వుండదు ఏం కావలసినా ఆయన తీరుస్తాడు ఆ సమయంలో ఆయనే భగవంతుడు! ఈ మాటలన్నీ శాంత చిన్నప్పుడు వింటున్నప్పుడు ఎంతో సంతోషపడేది తనకి నిజంగా పెళ్లవుతుందా?, ఎలాటి భర్త వొస్తాడు? తన్ని రోజూ సినిమాకి తీసుకెళ్తాడా? చక్కటి చీరలు కొంటాడా? అని అనేక ప్రశ్నలు వేసుకునేది పెళ్లయింది మొదట్లో భర్త తను అనుకున్నట్టే చాలా మంచివాడు! కాని- ఇప్పుడు మంచివాడు కాడనికాదు శాంత అనేది పూర్వంలాగా సంతోషంగా వుండదు తన కూడా అంతే అయింది చిన్నప్పుడు విన్న మాటల్లో నిజం చాలా తక్కువగా వుందని భావించింది పొద్దున్నే లేచి కాఫీ చెయ్యడం, పిల్లకి నీళ్లు పొయ్యటం, తల గవ్వటం, తను స్నానంచేసి వంటచెయ్యటం—ఇవన్నీ అయేసరికి పన్నెండు గంటలు! ఆయన వొచ్చి మాట్లాడ్డానికే వ్యవధి లేనట్టు ఇంత నోట్లో కొట్టుకుని మళ్ళీ పోయేవాడు భోంచేసి కాస్త విశ్రాంతి తీసుకోవటమూ మళ్ళీ కాఫీలూ భోజనాలూ రాత్రి పదింటికి పాపారావు ఇంటికి వొచ్చి భోంచేసి పడుక్కునేవాడు తనుకూడా పగలంత పనిచేసి అలిసిపోయేదేమో అంతే అయేది మరి ఈ దాంపత్య జీవితంలో సౌఖ్యం ఏదీ?—

ఇప్పుడు పాపారావు తెస్తున్న రాళ్లు సంసారానికి ఏమూలా చాలటంలేదు కరువొచ్చిందగ్గిర్నుంచీ అప్పులుకూడా కొన్ని చేశాడు అవి తీర్చటం ఎలాగా అని రాత్రులు ఆ భార్యాభర్తలు వొకటే ఆలోచన!

జయలక్ష్మి ఇప్పుడు పన్నెండేళ్లదయింది రెండో ఫారం చదువుతున్నది ఎంతసేపూ తన చదువూ, స్నేహితులే కాని ఇంట్లో అమ్మా నాన్నా అనే వాళ్లున్నారా అని కూడా మరిచిపోయేది వొకనాడు స్నేహితురాల్తో సినిమాకి వెళ్తానంది పాపారావు గట్టిగా చీవాట్లుపెట్టాడు తనదగ్గిర దమ్మిడీ కూడా లేదన్నాడు జయలక్ష్మి ఏడుస్తూ శాంతమ్మదగ్గిరికి వెళ్ళింది చాటున తీసి రూపాయి ఇచ్చి అవాళ సినిమాకి పంపేసింది శాంతమ్మకి జయలక్ష్మిమీద చాలా ప్రేమ పాపారావుకీ వుంది అంతకంటె చాలా ఎక్కువగా శాంతమ్మ జయలక్ష్మిని ముద్దుగా చూసేది!

వొకనాటి రాత్రి శాంతమ్మ దీర్ఘంగా ఆలోచన చేస్తున్నది ఏదో ఈ జీవితంలో సుఖం వుందని తను చిన్నప్పుడు పొరబాటున అనుకుంది నానా చికాకుల్తోనూ ఈ సంసారం ఎలాగో గడుస్తున్నది ఇంత 'చెత్తజీవితం' అని చిన్నప్పుడే తెలిసిపోయి వుంటే ఈ పెళ్లి ఛస్తే తను చేసుకుని వుండునా? శాంతమ్మగారు మరొకటికూడా ఆలోచించింది జయలక్ష్మి పెద్దదవుతున్నది ఆ అమ్మాయికి ఆయనప్పుడే సంబంధాలు చూడాలంటున్నారు కాని తనకి ఇష్టంలేదు తను ఎలాగో మోసపోయి ఈ గోతుల్లో పడ్డది తన కూతుర్ని మాత్రం ఈ జీవితపు అగాధాల్లోకి తోసెయ్యకూడదు తను పడుతున్నలాంటి శ్రమలూ, బాధలూ తన ముద్దుల జయలక్ష్మి కూడా పడాలా? శాంతమ్మ వొక్కసారిగా ఏడ్చింది చిన్నప్పుడు తను తప్పుగా విన్నది జయలక్ష్మికి తన విషయాలన్నీ చెప్తుంది పెళ్లయిన మొదట్లోనే కాస్త సౌఖ్యంకాని తర్వాత ఎన్ని కష్టాలో - హాయిగా పెళ్లి లేకుండా వుంటే ఈ బాధలూ శ్రమలూ తప్పుతాయి అని ఎన్నివిధాలో జయలక్ష్మికి బోధపరచాలి అనుకుంది:

జయలక్ష్మికి సంబంధాలు చూస్తున్నానని శాంతమ్మతండ్రి వుత్తరం రాశాడు పాపారావు ఆ సంగతి శాంతమ్మతో అన్నాడు ఆవిడ నోరు నొక్కుకుంది "వొద్దు జయకి పెళ్లీ వొద్దూ పెడాకులూ వొద్దూ - ఏదో దాన్నలా వుండనియ్యండి!" అన్నది "నీ కేం పిచ్చా? పెళ్లిచెయ్యకుండా పిల్లని ఇంట్లో ఎంతకాలం దాస్తావు? నువ్వు దాచినా ఆ పిల్లమాత్రం దాగుతుందా? నీకు పెళ్లయిపోయింది కాబట్టి తెలీదు -" అని పాపారావు నవ్వుతూ వెళ్లిపోయాడు శాంతమ్మకి మళ్ళీ ఏడుపొచ్చింది తనకి పెళ్లయిపోయింది కాబట్టి కూతురి బాధ తనకి అక్కర్లేదు! ఈ మాటలు ఎంత నమ్మదగేగావి వున్నాయో శాంతమ్మ ఏనాడో గ్రహించింది తన గుండెల్లో ప్రాణాలున్నంతకాలం జయలక్ష్మిని వొకడి చేతిలో పెట్టి నరకబాధ అనుభవించనియ్యనని తీక్షణంగా అనుకున్నది

జయలక్ష్మికి పెళ్లయింది భర్తకి పూనాలో వుద్యోగం - వెళ్లిపోయింది శాంతమ్మకి ఇప్పుడు వొంట్లో ఏమీ బాగాలేదు తను చేసిన ప్రతిజ్ఞ ఇలా నెరవేరిందనేటప్పటికి ఆవిడ గుండె చెరువయింది తను ఎంతో చెప్పింది ఏడ్చింది నాన్నతో తను పడ్డ కష్టాలగురించి చెప్పింది అల్లాంటివి మళ్ళీ తెలివున్న దవత్తా తన కూతురికి చెయ్యదంది ఐతే, లోకం, తన తండ్రీ, పాపారావూ అంతా వొకటయినారు తనొక్కతే వొక మాట! ఎవడిక్కావాలి తన మాట? పెళ్లి జరిగిపోయింది - జయలక్ష్మి వెళ్లిపోయింది చూస్తూ చూస్తూ తన కన్న కూతురి గొంతు ఎలా కోసిపారేసింది?

జయలక్ష్మికి పెళ్లయిన మరుక్షణంనుంచీ శాంతమ్మగారు కృంగి కృశించిపోవటం మొదలుపెట్టింది ఎంతసేపూ తన కూతుర్ని కళ్ళారా నరకకూపంలో దించేసేనే అనే చింతవల్లనే ఇలా ఐపోయింది ఆవిడ ఆఖరిదశలో కూడా "నీకు ఎంత ద్రోహం చేసేనమ్మా!" అని కూతుర్ని పట్టుకుని భోరుమని ఏడ్చింది

శాంతమ్మగారు పోయిన తర్వాత పాపారావు మళ్ళీ పెళ్లి చేసుకోలేదు అల్లుడింట్లోనే వుంటున్నాడు శాంతమ్మగారు పోతూపోతూ జయలక్ష్మికి వో మాట చెప్పింది "నేను ఎలాగో తెలియక నిన్ను గోతిలోకి దింపాను నువ్వయినా నీ సంతానాన్ని జాగ్రత్తగాచూడు నాలాగ వాళ్ల గొంతుకలు చూస్తూచూస్తూ పిసికెయ్యకు!" ఈ మాటలు శాంతమ్మగారు జయలక్ష్మితో మరీ మరీ చెప్పింది

జయలక్ష్మి భర్తకూడా ఏమంత డబ్బున్నవాడుకాదు మామగారూ, తండ్రీ అందరూ తననెత్తినే ఎక్కేసరికి ఆయననెత్తి మాడిపోయింది జయలక్ష్మికూడా తల్లిలాగే కష్టాల్తో జీవితం వెళ్లబుచ్చుతున్నది

శాంతమ్మగారి జీవితానికీ జయలక్ష్మి జీవితానికీ అట్టే ఏమీ భేదంలేదు శాంతమ్మ ఇరవైనాల్గుగంటలూ విచారంతో బాధపడేది జయలక్ష్మికి అంత విచారం లేదు జయలక్ష్మి భర్త నెలకి మూడొందలు సంపాయిస్తాడు అందులోనే తన తమ్ముడి చదువుకి కొంత వినియోగించాలి - మామగార్ని, తండ్రినీ పోషించాలి తనూ, తన కుటుంబమూ చూసుకోవాలి! జయలక్ష్మి వొకటను

(15-వ పేజీ చూడండి)

(బైరాగి తత్వం పాడుకుంటూ ప్రవేశిస్తాడు)

"ఏమి జన్మము, యేమి జీవనమూ
ఈ మాయ కాయమూ "

(పాడుకుంటూ వచ్చి అక్కడ పడివున్న సైంటిస్టు శవాన్ని చూసి అట్టహాసంగా నవ్వుతాడు ఆ నవ్వులో పిశాచత్వం ప్రతిధ్వనించింది)

బైరాగి జెయ్, సీతారామ్! నాయనలారా! యీ ప్రపంచం వట్టిమాయ! ఈ యుద్ధాలు వట్ట మిథ్య! యీ వుద్యమాలు వట్టిభ్రమ!

యు॥నా ఈ తత్వాలూ, యీ రకం వేదాంతం నమ్మకండి వాళ్లు చెప్పేదేమిటో వాళ్లకే తెలియదు ఈ యుద్ధం వట్టమిథ్య అంటున్నాడీ బైరాగి మన రక్తమాంసాలతోనూ, కన్నీటిధారలతోనూ, వ్రక్కలైన హృదయాలతోనూ యీ యుద్ధాన్ని అనుభవించాం ఇది మిథ్య యెలా అవుతుంది?

ఒక యువకుడు ఓస్వామీ! నీ తత్వాలు మా కక్కర్లేదు వెళ్లి, తెలుగు సినిమాలలోనూ, మూడవ తరగతి రైలుపెట్టెల్లోనూ పాడుకో మాకు మానవుడిలోనూ, భవిష్యత్తులోనూ నమ్మకముంది ఇక్కడ నీకు స్థానం లేదు

బైరాగి జెయ్! సీతారామ్! నాయనలారా! నా కెక్కడా స్థానంలేదు ఆ పరమాత్మ సాన్నిధ్యమే నాకు గమ్యస్థానం శెలవు

"గూన్నాళ్ల ముచ్చటకు మురిసేవు చిలకా" అని పాడుకుంటూ వెళ్లిపోతాడు

★

# వ్యర్థపుటాశలు

(12-వ పేజీ తరువాయి)

కుంది తన తండ్రి వందరూపాయలు సంపాయించి తెచ్చినా తన సంసారం ఆనాడు తిన్నగా లేదు ఈనాడు తనభర్త ఎంత తెస్తున్నా చాలకుండాపోతున్నది 'అన్ని సంసారాలవాళ్లూ అలాగే బాధ పడుతున్నారు కాబోలు' అనే నిజాన్ని కూడ బలుక్కుంది జయలక్ష్మి తన తల్లిలాగా 'సంసారాన్ని చూస్తూ' ఏడవలేదు చిన్నప్పుడు తనన్నూ, స్నేహితులూ, ఆనందం తెలుచుకొని విచారించేది అలాంటిది మళ్లీరాదు! ఆ రోజుల్లో తను అనుభవించిన మనోహరమయిన ఏళ్లకోసం ఎన్ని ఏళ్లు తపస్సు చెయ్యాలి? తల్లి చావూ, ఆవిడ ఆఖరి మాటలూ జ్ఞాపకం వొస్తున్నప్పుడు జయలక్ష్మి కళ్లు నీళ్లతో నిండేవి!

తల్లి మాటప్రకారం జయలక్ష్మి తన పిల్లల గొంతుకలు ఛస్తే పిసికెయ్యననుకుంది జయలక్ష్మి వొక్కత్తే తనతల్లికి బిడ్డ! కాని జయలక్ష్మికి ముగ్గురు కూతుళ్లు వరసగా పుట్టారు దీంతో ఆవిడకి మరీ 'దీని గావుండేది తల్లిమాట చెల్లించగలనా అని బాధపడేది

పెద్దమ్మాయికి పదహారేళ్లకే పెళ్లయింది జయలక్ష్మి విచారించింది ఈ జీవితపు గోతుల్లో తెలియక తనతల్లి దిగింది - తెలియకే తనూ దిగింది - తెలిసి తనకూతుర్ని దింపింది! అందుకే విచారం! తనకికూడా తండ్రీ, భర్తా, లోకం ప్రతికూలం వహించారు ఆనాడు శాంతమ్మమాట ఎంతమంది విన్నారో ఈనాడు జయలక్ష్మి మాటా అంతమందే విన్నారు!!

జయలక్ష్మికి ముగ్గురు కూతుళ్ల తర్వాత వొక పిల్లాడు పుట్టిపోయినాడు తర్వాత మరి పిల్లలు కలగలేదు తల్లిమాటలు ఎంతో నిజం అని తను నమ్మింది తన సంతానాన్ని చక్కదిద్దుకోవాలనుకుంది - కానీ వీలులేకపోయింది!

ఐతే జయలక్ష్మికూడా తన ముగ్గురు పిల్లలకే సంసారపు కష్టాల్ని చెప్పింది వాళ్ల సంతానాన్ని ఖూనీ చెయ్యొద్దంది వాళ్ల మ్మమ్మా, తనూ ఎంత ప్రయత్నించారో - లాభం ఎలా లేకపోయిందో చెప్పింది వాళ్లనిమాత్రం ఇల్లాంటి పనులు చెయ్యొద్దని గ్రతిమాలుకుంది ఇంతేనా వెధవ జీవితం? ఛ వలోకం? లోకానికి కష్టసుఖాలు నాటవు కాని తనకు బాగా నాటుకున్నాంయ్! జయలక్ష్మి తన కూతుళ్లన్నా ఇలాంటి చెత్తపన్లు చెయ్యరని ఎంతో ఆశ పెట్టుకున్నుంది

జయలక్ష్మి భర్తపోయిన ఆ కేళ్ళకి పోయింది కూతుళ్లతో మళ్లీ మళ్లీ ఆమాటలే అంటూ మరీ తన జీవితం చాలించుకున్నది

కాని జయలక్ష్మి మాటలు అడ్డు తిరిగినై! కూతుళ్ల కూతుళ్లకి పెళ్లిళ్లయిపోతున్నై వాళ్ల సంతానాలకీ ఐపోతున్నై! అంతే! అలాగే ప్రతీ తరానికీ పరిపాటయిపోయింది అదొక మామూలుగా మారింది తాము అనుకున్నట్టు ఈ లోకంలో ఏదీ జరగదని చచ్చిన శాంతమ్మా జయలక్ష్మి అనుకోలేరు! వాళ్ల సంతానాలన్నా తమలాగా కష్టాల్లో వుండరనే ఆశలుకూడా వాళ్లని వొదల్లేదు!!

★

---

"అబ్బీ, నీకు గ్రహణశక్తి బొత్తిగా లేదు."

"అంటే?"

"అదే!"

* * * *

"మేష్టరుగారూ, నా కాంపోజిషను కింద ఏదో రాశారు, తెలీటం లేదండీ"

"నీ దస్తూరీ ఇంకా స్పష్టంగా ఉండాలని రాశాను"